విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 16, మార్చి 2025

సీఎం సహాయ నిధి రూ.18.64 లక్షల పంపిణీ

విశాలాంధ్ర - కళ్యాణదుర్గం : ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 13 మంది బాధితులకు రూ.18.64 లక్షల చెక్కులను శనివారం ఎమ్మెల్యే సురేంద్రబాబు అందించారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ.6.50 లక్షల సహాయం అందించారు. మరో కార్యకర్తకు రూ.3.50 లక్షల చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్యం చేయించడం ద్వారా అందుకైనా ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందిస్తున్నామన్నారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి సాగునీటి కాలువలు తవ్వడా నికి భూసేకరణ కోసం రూ.60 కోట్లు కేటాయించారని, మరో వంద కోట్లు రూపాయలు కావాలని ముఖ్యమంత్రిని అడిగామని వివరించారు. తొందర్లోనే బిటిపి పనులు మొదలు పెడతామన్నారు. విపక్ష పార్టీలకు ఆరోపణలు చేయడానికి అవకాశం లేకుండా అభివృద్ధి పనులు చేసుకుంటూ పోతామన్నారు. మే 29న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలను గ్రామ గ్రామాన వైభవంగా జరపాలని కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, అమిలినేని లక్ష్మీనారాయణ, శ్రీరాములు, మండల కన్వీనర్లు శివన్న, గోళ్ళ వెంకటేశులు , శ్రీనివాసరెడ్డి, డిష్ మురళి తదితరులు పాల్గొన్నారు. స్థానిక అక్కమాంబ దేవాలయ నూతన కమిటీ అధ్యక్షురాలుగా ఎన్నికైన పద్మావతి ఎమ్మెల్యేని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

నిర్మాణాలను తొలగించండి

విశాలాంధ్ర -తాడిపత్రి: గన్నెవారి పల్లి కాలనీ సచివాలయం సందులో రహదారికు అడ్డంగా నిర్మించిన నిర్మాణాలను తొలగించాలని తాడిపత్రి నియోజకవర్గ వాణిజ్య అధ్యక్షులు కోనా రంగనాయకులు, కాలనీ ప్రజలు కలసి శనివారం గ్రామ సభలో ఇన్చార్జి ఎంపీడీవో, ఈఓఆర్డి వెంకటేష్, పంచాయతీ కార్య దర్శి రామకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాడిపత్రి నియో జకవర్గ అధ్యక్షులు కోనా రంగనాయకులు మాట్లాడుతూ గన్నెవారిపల్లి కాలనీ సచివాలయం సందు అడ్డ రోడ్డుకు పంచాయతీ స్థలంలో ఆ సందులోని డేవిడ్ అనే వ్యక్తి అక్రమ నిర్మాణాలు చేశారు. ఈ సందులో ట్రాక్టర్లు, కార్లు, ద్విచక్ర వాహనాలు, పాదాచార్యులు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా డేవిడ్ అనే వ్యక్తి రోడ్డుకు అడ్డంగా నిర్మాణాలు చేపట్టిందే కాక అతని ఇంటి వద్ద వాహనాలు తిరుగుతూ ఉంటే డేవిడ్ కుటుంబ సభ్యులు ఈ స్థలం మాది ఈ రోడ్డులో వాహనాలు తిరగకూ డదని వాహనదారులపై దౌర్జన్యానికి దిగుతున్నారు. కావున పంచా యతి అధికారులు ప్రజల ఫిర్యాదుకు స్పందించి, క్షేత్రస్థాయిన పరిశీలించి, డేవిడ్ అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను తొలగించి, ఆ రహదారిలో వాహనదారులు, పాదాచార్యులు వెళ్లడానికి మార్గం సుగమం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

పనులు కల్పించడంలో ప్రభుత్వ వైఫల్యం

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు పనులను కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కృష్ణమూర్తి పేర్కొన్నారు. ఉపాధి హామీ కూలీ పనులను పరిశీలించడానికి శనివారం ఉరవకొండలో స్కూటర్ యాత్రను వారు ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ ఉరవకొండ మండలంలో కేవలం నాలుగు గ్రామాలలో 160 మందికి మాత్రమే ఉపాధి హామీ పనులు కల్పించారాని మిగిలిన 23 గ్రామాలలో కనీసం ఒక్కరు కూడా పని కల్పించిన పరిస్థితి లేదన్నారు. అదేవిధంగా విడపనకల్లు మండలంలో రెండు గ్రామాలు 35 మందికి వజ్రకరూరు మండలం రెండు గ్రామాలు 45 మందికి మాత్రమే ఉపాధి హామీ పనులు కల్పించారన్నారు. ఉపాధి హామీ సిబ్బంది వ్యవసాయ కూలీలకు పనులు కల్పించడంలో ప్రభుత్వము అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. రేణుమాకులపల్లి గ్రామంలో పనుల దగ్గర పరిశీలించగా కేవలం 14 మంది మాత్రమే పనులు చేస్తున్నారని చేసిన పనులకు గత మూడు నెలల నుండి బిల్లులు పెండింగ్లో ఉన్నట్లు కూలీలు తెలిపారు. జిల్లావ్యాప్తంగా సుమారుగా 48 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని పనులు చేసే చోట కనీస సౌకర్యాలు కూడా లేవన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలని జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలని పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని, కూలీలకు పనిముట్లు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి, వెంకటేశులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుండాల తాండా ఆదర్శంగా నిలవాలి

- గ్రామాన్ని స్వర్ణ గ్రామంగా తీర్చిదిద్దాలి
- ప్లాస్టిక్ వాడకం తక్కువ చేయాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర -గుంతకల్: మండలంలోని గుండాల తాండాలో జిల్లా స్థాయిలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ జిల్లాలోని అన్ని గ్రామాలకు గుండాల తాండా గ్రామం ఆదర్శంగా నిలవాలని , అలాగే గుంతకల్ మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్. ప్లాస్టిక్ లేని స్వచ్ఛభారత్‌ను చూద్దాం అని పిలుపునిచ్చారు. గుంతకల్లు మండల పరిధిలోని గుండాల తాండా గ్రామంలో శనివారం నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా చెత్త నుంచి సంపద తయారు కేంద్రం (ఎస్డబ్ల్యూపిసి షెడ్) వద్ద ఎన్ఏడిఈపి కింద కంపోస్టు పిట్స్‌కి జిల్లా కలెక్టర్ భూమి పూజ చేశారు. అక్కడే చెట్టు నాటి నీరు పోశారు. అనంతరం గ్రామంలో లబ్ధిదారురాలు కేసులమ్మ ఇంటి వద్ద వ్యక్తిగత సోప్ పిట్ ను ప్రారంభించారు. తదనంతరం గ్రామంలో అంగన్వాడి స్కూల్ వద్ద రూఫ్ టాప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్‌కి జిల్లా కలెక్టర్ భూమి పూజ చేశారు. ఆ తరువాత కమ్యూనిటీ సోప్ పిట్‌కు భూమి పూజ చేశారు. అనంతరం 11మంది లబ్ధిదారులకు ఏపీఎంఐపీ కింద స్ప్రింక్లర్లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. తదనంతరం లబ్ధిదారురాలు మంగమ్మ తోటలో కంపోస్టు పిట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఎమ్మెల్యే తమ్ముడు నారాయణ స్వామి, ఎంపిపి మాధవి, సర్పంచ్ మోతమ్మ, గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్, ఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈఓ రామచంద్రారెడ్డి, ఆయా శాఖల అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

త్వరలో హెచ్ఎల్‌సి పనులు ప్రారంభం

విశాలాంధ్ర - బొమ్మనహాళ్ : హెచ్.ఎల్.సి అత్యవసర పనులకు మరమ్మత్తులు చేయాలని ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయించింది. నీటి ప్రవాహానికి అడ్డంకి ఉండకుడదు అని రూ.34.95 కోట్లు వ్యయంతో 10పనులు చేసేందకు చర్యలు తీసుకుంది. అత్యవసర పనులు చేసేందకు ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ప్రత్యేక శ్రద్ధ వహించారు. శనివారం అనంతపురం హెచ్ఎల్సీ ఎస్ఈ రాజశేఖర్ హెచ్ఎల్సీ కాలువ ను పరిశీలించారు. మండలంలోని క్రిష్టాపురం, ఉంతకల్లు, మైలాపురం, ఉద్దేహాళ్ గ్రామ సమీపంలోని 126,105, 109 కిలో మిటర్ వద్ద కాలువ, వంతెనలను పరిశీలించారు. నీటి ప్రవాహానికి అడ్డంగా లేకుండా కాలువలో వాటిని తొలగించాలని స్థానిక అధికారులకు, సిబ్బందికి అదేశించారు. స్థానిక విలేకరులతో ఎస్ఈ మాట్లాడుతు 165 కిలో మిటర్ నుండి 189 కిలో మిటర్ వరకు 10 పనులకు రూ. 34.95 కోట్లు తో పనులు జరుగుతాయని త్వరలో కాంట్రాక్టర్లు హెచ్ఎల్సీ కాలువ అత్యవసర పనులు ప్రారంభిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే నిధులు కేటాయించి టెండర్లు ముగిసిందని చెప్పారు. జులై నాటికి పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. బొమ్మనహాళ్ మండలంలో రూ.16 కోట్లు వ్యయం తో వంతెన, లైనింగ్ పనులు జరుగుతయని తెలిపారు. ఎప్పటికప్పుడు పనులు పరిశీలిస్తూ పనులు నాణ్యత ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెఈఈ అల్తాఫ్ తదితరలు పాల్గొన్నారు.

ఆసక్తికరంగా రాతిదూలం పోటీలు

విశాలాంధ్ర -యాడికి : మండల కేంద్రం వేములపాడు మార్కెట్ యార్డు ఆవరణలో శనివారం రాతిదూలం లాగుడు పోటీలు ఆసక్తికరంగా సాగాయి మొత్తం 13 జతల రుసభరాజాల యజమానులు తమ ఎద్దులను రంగంలోకి దింపారు పోటాపోటీగా సాగుతున్న రాతి దూలం లాగుడు పోటీలు తిలకించడానికి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి క్లాస్ వన్ కాంట్రాక్టర్ లక్ష రూపాయల ప్రథమ బహుమతి దాత చవ్వా గోపాల్ రెడ్డి టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు వేలూరు రంగయ్య ఎండను సైతం లెక్క చేయక పోటీలు తిలకించారు.

ఉపాధి కూలీలకు బిల్లులు తక్షణమే చెల్లించాలి

విశాలాంధ్ర-శింగనమల : శింగనమల నియోజ కవర్గం పుట్లూరు మండలంలోని తక్కల్లపల్లి గ్రామంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి పనులు పరిశీలించి కూలీలు సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ డి.పెద్దయ్య అనంతరం ఆయన మాట్లాడుతూ 6 వారాలుగా పనిచేసినా ఒక్క రూపాయి కూలి డబ్బులు రాలేదని భూమి గట్టిగా వుండడంతో రోజుకు వేతనం 300 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు, పెద్దిరాజు, తక్కళ్లపల్లి గ్రామ సిపిఐ పార్టీ శాఖ కార్యదర్శి బాలు, దేవరాజు, తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కును కాపాడుకుందాం

విశాలాంధ్ర - రాయదుర్గం : విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో రాయదుర్గం పట్టణంలోని వినాయక కూడలి వద్ద సిపిఐ కమ్యూనిస్టులు ఆధ్వర్యంలో శనివారం రోజున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ తాలూకా కార్యదర్శి నాగార్జున మాట్లాడుతూ బలిదానాలతో ఏర్పడిన విశాఖ ఉక్కును కాపాడుకుందాం ప్రైవేటీకరణకు నిలుపుదలకు చేయాలంటూ నినాదాలు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గోస్వీర్ గుమ్మగట్ట ,మండల కార్యదర్శి తిప్పేస్వామి, వజ్రకరూరు మండల కార్యదర్శి సుల్తాన్ ,రాయదుర్గం మండల కార్యదర్శి దుర్గన్న తేజ కలుగోడు మండల ఇంచార్జ్ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్‌కు తీవ్ర గాయాలు

వ్యాక్సిన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - శింగనమల : మండల కేంద్రంలోని మహిళా హెల్త్ సెంటర్లో విధులు నిర్వహిస్తున్న ఆశా వర్కర్ పద్మావతి శనివారం సలకం చెరువు నుండి శింగనమలకు వ్యాక్సిన్ తీసుకొని వస్తుండగా చిన్నమట్లగొంది వద్ద ద్విచక్ర వాహనంపై నుండి కిందికి పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి శింగనమల ప్రభుత్వ ఆసుపత్రికితీసుకు రావడంతో వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్య చికిత్స కొరకు జిల్లా కేంద్రములోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి 108వాహనం ద్వారా తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిసింది. ఈసందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడుతూ వ్యాక్సిన్ తీసుకువచ్చే యం పి ఎచ్ ఓ మేల్ పోస్ట్ ఖాళీగా ఉండడంతో ప్రతిసారి సలకం చెరువుకు వెళ్లి వ్యాక్సిన్ తీసుకురావడం ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అందరికీ అనుకూలంగా మండల కేంద్రంలోని సిఎచ్‌సిలో వ్యాక్సిన్ ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

గిట్టుబాటు ధర కల్పించాలి

విశాలాంధ్ర-శింగనమల : మండల పరిధిలోని కల్లుమడి గ్రామ సిపిఐ నూతన కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు పెట్టిన పెట్టుబడి రాక అప్పుల పాలవుతున్నారన్నారు. మరోపక్క రబీలో పండిస్తున్న పంటలకు పంటల బీమా ప్రీమియం గతంలో ప్రభుత్వమే చెల్లించడం జరుగుతున్నది కానీ రబీలో ఈ సంవత్సరం నుండి రైతులే పంటల బీమా చెల్లించాలని ప్రభుత్వం చెప్పడం సిగ్గుచేటన్నారు.

నూతన కమిటీ : శాఖ కార్యదర్శిగా సుంకన్న సహాయ కార్యదర్శి నాగరాజు,9మందిని కమిటీ సభ్యులను ఎన్నుకోన్నారు. ఈ కార్యక్రమంలో మధు యాదవ్, చేనేత మధు, రామసుబ్బారెడ్డి ,సురేష్, నల్లమ్మ, నాగార్జున, శంకర,వెంకటేష్,నల్లప్ప,ప్రకాశం,మునీంద్రలు పాల్గొన్నారు.

మహిళా ప్రొఫెసర్ ఆత్మహత్య

విశాలాంధ్ర - అనంతపురం క్రైం: బుక్కరాయసముద్రం మండలం జంతులూరు వద్ద ఉన్న సెంట్రల్ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్న యోజిత సహా(28)అనే మహిళ ప్రొఫెసర్ ఉరి వేసుకొని శనివారం ఆత్మహత్య కు పాల్పడింది. మండల కేంద్రంలో ప్రొఫెసర్ అద్దె ఇంట్లో ఉంటోంది. తన అద్దె ఇంట్లోనే ప్రొఫెసర్ శనివారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఛత్తీస్గడ్ రాష్ట్రం రాయపూర్ కి చెందిన మహిళగా పోలీసులు గుర్తించారు. సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. ప్రొఫెసర్ ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. ప్రొఫెసర్ ఆత్మహత్యపై బుక్కరాయసముద్రం మండల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో అంగన్వాడీ ఆయా మృతి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : ద్విచక్ర వాహనంలో వెళ్తున్న భార్యాభర్తలు అదుపుతప్పి డివైడరు ఢీకొనడంతో ఒకరు మృతి చెందారు. కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని గూబనపల్లి సమీపంలో శనివారం సాయంత్రం జరిగిన ఈ సంఘటనలో బెలుగుప్ప మండలం నరసాపురం గ్రామానికి చెందిన అంగన్వాడి ఆయా లక్ష్మి మృతి చెందారు. భర్తతో కలిసి కళ్యాణదుర్గం వచ్చి తిరిగి వెళుతుండగా రోడ్డు డివైడర్ ను ఢీకొన్నారు. లక్ష్మీ అక్కడికక్కడే మృతిచెందగా స్వల్ప గాయాలతో భర్త కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పరీక్ష ఫలితాలు విడుదల..

విశాలాంధ్ర - జెఎన్టియుఏ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురము విశ్వవిద్యాలయం పరిధిలో 2024 - 2025 సంవత్సరం లో నిర్వహించిన పరీక్షలు ఎంటెక్ నాలుగవ సెమిస్టర్ (ఆర్21) సప్లి మెంటరీ, ఏం ఫార్మసీ ..నాలుగవ సెమిస్టర్ (ఆర్21) రెండవ సెమిస్టర్ (ఆర్21) సప్లిమెంటరీ, ఒకటవ సెమిస్టర్ (ఆర్21) రెగ్యులర్ , సప్లి మెంటరీ, బి ఫార్మసీ రెండవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్25) రెగ్యులర్ ఒకటవ సెమిస్టర్ (ఆర్19),(ఆర్ 15). సప్లిమెంటరీ రెండవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్19)(ఆర్15) సప్లిమెంటరీ ఫార్మా డీ . నాలుగవ , మూడవ , రెండవ సంవత్సరం (17) అడ్వాన్స్ సప్లిమెంటరీ రెండవ సంవత్సరం (ఆర్14) సప్లిమెంటరీ మరియు.ఒకటవ సంవత్సరం (ఆర్17)(ఆర్14) సప్లిమెంటరీ. పరీక్షా ఫలితాలను ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య ఆదేశాలతో విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య వి. నాగ ప్రసాద్ నాయుడు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య ఎ.పి. శివ కుమార్ , అడిషినల్ కంట్రోలర్స్ ఆచార్య జి.శంకర్, శేఖర్ రాజు , డా ఎం. అంకారావు , డా ఎస్. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా పలితాలను జెఎన్టియు వెబ్సైట్లో తెలుసుకోవచ్చని విద్యార్థులకు సూచించారు.

పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల

విశాలాంధ్ర-ఉరవకొండ : పాలిసెట్ 2025 కోర్సులు ప్రవేశాలకు ఈనెల 12 నుంచి ఏప్రిల్ 15 వరకు దరఖాస్తుల స్వీకరణ చేపట్టనున్నట్లు ఉరవకొండ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఆశ్రఫ్ అలీ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే పాలిసెట్ -2025 షెడ్యూల్ను రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండలి విడుదల చేసిందని తెలిపారు. ఏప్రిల్ 30 తేదీ నా పాలిసెట్ ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. పదవ తరగతి లేదా సమాన తత్సమాన పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు పాలిసెట్ ఎంట్రన్స్ పరీక్షకై దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు పరీక్షకు దరఖాస్తు చేసుకునేవారు కళాశాలలో ఏర్పాటుచేసిన హెల్ప్ లైన్ సెంటర్ ఆన్లైను మీసేవ కేంద్రాల్లో ఇంటర్నెట్ సెంటర్లలో దరఖాస్తు చేసుకోవాల న్నారు. ఓసి, బీసీ విద్యార్థులు 400 రూపాయలు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు వంద రూపాయలు రుసుమును చెల్లించాల్సి ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

ముగిసిన ఇంటర్ పరీక్షలు

విశాలాంధ్ర - నార్పల : ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. ఇంటర్ పరీక్షలు మార్చి 01 పరీక్షలు ప్రారంభమై మార్చి 15 నాటికి ముగిశాయి. మండలాల పరిధిలోని పప్పురు, కస్తూర్బా, ప్రభుత్వ జూనియర్ కళాశాల మూడు కళాశాలలకు చెందిన ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థుల కోసం నార్పల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చివరి పరీక్షకు ద్వితీయ సంవత్సరం 181 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ బాలప్ప తెలియజేశారు. శనివారం సెకండియర్ పరీక్షలు ముగియడంతో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా ఇంటిబాట పట్టారు. కొందరు విద్యార్థులు పరీక్షల ఫలితాలపై ధీమా వ్యక్తం చేశారు. మరోకొందరు విద్యార్థులు , చిన్న, చిన్న పార్టీలు చేసుకోవడం కనిపించింది. రెండేళ్ల పాటు ఒకేచోట చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు పూర్తవడంతో విడిపోతున్నామన్న బాధ వారిలో కనిపించింది. గత రెండు నెలలుగా రాత్రి పగలు కష్టపడి చదువుకొని పరీక్షలు రాశామని విద్యార్థులు తెలిపారు.

పది పరీక్షలకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర-కూడేరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నుండి జరిగే పదవ తరగతి పబ్లిక్,పరీక్షలకు పగడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ గౌస్ విలేకరులకు తెలిపారు, కూడేరు మండలంలోని ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు బాలురు 130మంది, బాలికలు 150 మంది మొత్తం 280 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఇతర ఒకేషనల్ 39 మంది విద్యార్థులు, కంపార్ట్మెంట్ కింద 42మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు, మండలంలో కూడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200 మందివిద్యార్థులుపరీక్షకు హాజరైతున్నట్లు, ఎలాంటి మాస్ కాపింగ్ జరగకుండా పరీక్ష రాసే గదులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేజీవీబీ పాఠశాల యందు ఏర్పాటు చేసినట్లు తెలిపారు,కేజీవిపి పాఠశాలలో 100మంది విద్యార్థులుపరీక్షలకు హాజరైనట్లు తెలిపారు.

మున్సిపల్ గెజిట్ ప్రకారం సుంకం వసూలు చేయాలి

విశాలాంధ్ర - గుంతకల్ : మున్సిపల్ గెజిట్ ప్రకారం సుంకం వసూలు చేయాలని, గెజిట్ కంటే ఎక్కువ వసూలు చేస్తున్నారని బి.తిమ్మప్ప అన్నారు. మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ కమిషనర్‌కి చిన్న వ్యాపారస్తుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బి.తిమప్ప మాట్లాడుతూ మున్సిపల్ గెజిట్ ప్రకారము సుంకం వసూలు చేయాలని, గుత్తేదారులు గెజిట్ కంటే ఎక్కువ సుంకం వసూలు చేస్తున్నారని, కాబట్టి ఈసారి గెజిట్లో పొందుపరిచినటువంటి ప్రకారమే సుంకం వసూలు చేసేటట్లు గుత్తేదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర - రాయదుర్గం : రాయదుర్గం సేవా భరత్ ట్రస్ట్ వ్యవస్థాపకులు అధ్యక్షులు గంగాధర్ సహకారంతో కేజీబీవీ విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని శనివారం పంపిణీ చేశారు. విద్యార్థినిలు పబ్లిక్ పరీక్ష భయాన్ని వీడండి మంచి ఉత్తీర్ణత సాధించండి. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు తనయుడు కాలువ భరత్ అనంతపురం పార్లమెంట్ జిల్లా ఏఐవైఎఫ్ అధ్యక్షులు కోట్రేష్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు రాయదుర్గం పట్టణం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినులు పదవ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలని తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యార్థినిలు మరింతగా చదువులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేజీబీవి ఎస్ఓ వెంకటలక్ష్మి ఉపాధ్యాయురాలు ఏఐవైఎఫ్ తాలూక అధ్యక్షులు కుమార్ అఖిల బంధం సేవా సంస్థ అధ్యక్షులు నాగయ్య విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

జేఎన్టీయూ స్నాతకోత్సవం నోటిఫికేషన్ విడుదల

విశాలాంధ్ర - జేఎన్టీయూ ఏ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం 14 వ స్నాతకోత్సవం నోటిఫికేషన్ ను వీసీ ఆచార్య హెచ్ సుదర్శన్ రావు ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య ఎస్ కృష్ణయ్య శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. 2023-2024లో యూజీ, పీజీ, పీహెచ్డీ కోర్స్ పూర్తి చేస్తున్న విద్యార్థులు జేఎన్టీయూఏ వెబ్సైట్లో ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునే వెసులుబాటును కల్పించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నీటిలో పడి ఇరువురు బాలికలు మృతి

విశాలాంధ్ర-గార్లదిన్నె : మండల పరిధిలోని కల్లూరు గ్రామ సమీపంలో కొండ కింద కొట్టాలో నివాసం ఉన్నటువంటి సంచారాలు చేసే వారు నివాసం ఉంటున్నారు. అయితే ఎద్దులు మేపేందుకు పెన్న నది సమీపంలో ఒక నీటి గుంట వద్దకు నీరు తాపడానికి ఇద్దరు బాలికలు వెళ్లారు. ఎద్దులు పెన్నా నదిలో దిగి నీరు తాగుతుండగా.. వాటిని బయటకు తోలే ప్రయత్నంలో ఇద్దరు బాలికలు ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతి చెందారు. మృతులు కల్లూరుకి చెందిన లక్ష్మి(10), హరిణి (12)లుగా గుర్తించారు. విషయం తెలుసుకున్న సింగలమల నియోజకవర్గం దిసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి మృతుల కుటుంబాన్ని పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి పదివేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ పాండు కల్లూరు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ వడ్ల రాము, సీనియర్ నాయకుడు సుధాకర్ రెడ్డి,విభూది బాబయ్య, యూనిట్ ఇంచార్జ్ అశోక్ కుమార్ ,టీడీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుదాం

విశాలాంధ్ర- కూడేరు : మండలపరిధిలోని అరవకూరులో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా ఇరిగేషన్ డిఇ.రాజకుమర్ ఇరిగేషన్ ఏ ఈ సుధాకర్‌లు పనులును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వివేక్ రెడ్డి, టీడీపీ మండల నాయకులు పుట్టా, నరేష్, ఆయకట్టు అధ్యక్షుడు ఎం ఈశ్వరయ్య, అరవకూరు టీడీపి నాయకులు కావాలి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-నార్పల: పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ ను ప్రజలందరూ నిషేధించాలని పంచాయతీ కార్యదర్శి శ్యామల తెలిపారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుప్రియ, యుఆర్‌డి శైలజ రాణి, సచివాలయం సిబ్బంది, పంచాయతీకార్మికులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - గుత్తి : మున్సిపాలిటీ పరిధిలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలా మూడవ శనివారం "స్వర్ణఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర"లో భాగంగా గుత్తి పురపాలక సంఘం పరిధిలో కమిషనర్ బి.జబ్బార్ మియా ఆధ్వర్యంలో వివిధ శాఖల సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, శానిటరీ ఇన్స్ పెక్టర్ మహబూబ్ భాషా, నెట్టి కళ్ళు, ఫాయాజ్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ఉరవకొండ : పట్టణంలో ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలుకు అవగాహన కల్పించేందుకు అధికారులు ర్యాలీ నిర్వహించారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో రవి ప్రసాద్, గ్రామ కార్యదర్శి గౌస్ సాహెబ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం ఆర్డబ్ల్యూఎస్, ఐసిడిఎస్ సిబ్బంది తోపాటు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - శెట్టూరు : స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ లో భాగంగా శనివారం శెట్టూరు మండల కేంద్రంలో స్వచ్ఛ్ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల్ స్పెషల్ ఆఫీసర్ సురేష్ కుమార్, ఎస్సై రాంభూపాల్, హాజరయ్యారు వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారాన్ని స్వచ్ఛ్ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ గా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో రఘురామారావు, గ్రామ సర్పంచ్ కుమార్ ఆర్డబ్ల్యూసీ ఏఈ సురేంద్ర ప్రసాద్, హౌసింగ్ ఏఈ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - బొమ్మనహాల్ : మండల కేంద్రంతో పాటు, దర్గా హొన్నూరు, ఉద్దేహాల్ తదితర గ్రామాల్లో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై మండల స్థాయి అధికారులు ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ కూడలిలో మానవహారం ఏర్పడి ప్రతిజ్ఞ నిర్వహించారు. శనివారం ఎంపీడీవో విజయ భాస్కర్, ఈఓపిఆర్డి దాస్ పంచాయతీ కార్యదర్శులు పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి బస్టాండ్‌లో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివన్న తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-డీహిరేహల్ : మండలం మండలంలోని జ్యోతిబాపూలే స్కూల్ నందు విద్యార్థులకు శనివారం ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ప్రిన్సిపాల్ సజీద ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వచ్ఛందరపై అవగాహన కలిగించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు కానిస్టేబుల్ గంగన్న తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-తాడిపత్రి: ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఉద్యోగి కృషి చేయాలని ఇన్చార్జ్ ఎంపీడీవో, ఈఓఆర్డి వెంకటేష్ పేర్కొన్నారు. శనివారము గన్నెనవారిపల్లి కాలనీలోని నాయి బ్రాహ్మణ కళ్యాణ మండపంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభకు ముఖ్య అతిథిగా ఇన్చార్జ్ ఎంపీడీవో, ఈవోఆర్డి వెంకటేష్ తాడిపత్రి నియోజకవర్గ వాణిజ్య అధ్యక్షులు కోనా రంగనాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఎంపీడీవో వెంకటేష్ మాట్లాడుతూ గన్నెవారిపల్లి కాలనీలోని షాపులలో ప్లాస్టిక్ అమ్మకాలను నిలిపివేయాలని షాప్ యజమానులకు సూచించాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

విశాలాంధ్ర - హిందూపురం : నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనిజిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పేర్కొన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రి నందు శనివారం సమావేశ మందిరంలో జిల్లా హిందూపురం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డి సి హెచ్ ఓ. తిపేంద్ర నాయక్, జిల్లా ఆసుపత్రి సూపరెంటెంట్ లింగన్న, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, ఆర్ ఎం ఓ డేవిడ్, కమిటీ మెంబర్లు విద్యాసాగర్, శ్రీదేవి, లక్ష్మీ నరసింహ, ఎన్టీఆర్ వైద్య సేవ ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రికి అభివృద్ధికి అనేక పనులకు ఈరోజు ఆమోదించడం జరిగిందని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. అత్యవసర చికిత్స విభాగంలో వైద్యులు, వైద్య సిబ్బంది 24 ఐ 7 విధులు నిర్వహించాలని తెలిపారు. ఆసుపత్రిని పరిసరాలు, పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు

విశాలాంధ్ర-కదిరి : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామకృష్ణ , సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్‌పై ఫేస్ బుక్ లో అనుచిత వ్యాఖ్యలు చేసిన పసుపులేటి రమేష్ పై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ డివి నారాయణరెడ్డి పేర్కొన్నారు. పేస్ బుక్ నందు అనవసరమైన అభియోగాలు మోపుతూ వారి అభిమానులకు, కార్యకర్తల యొక్క మనోభావాలను దెబ్బతీసేలా, సమాజములో రెండు వర్గాల మధ్య రెచ్చగొట్టే విధంగా ఆమడగూరు మండలం, తకంటివారి పల్లికి. చెందిన పసుపులేటి రమేష్ పై వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి కదిరప్ప ఇచ్చిన పిర్యాదు మేరకు పసుపులేటి రమేష్ పై టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

ప్లాస్టిక్ రహిత సమాజమే ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర - హిందూపురం : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా హిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం పురపాలక కార్యాలయంలో శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్, మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ స్వచ్ఛ ఆంధ్రా స్వచ్ఛ హిందూపురం ర్యాలిని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి ఆర్ఎస్ రోడ్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ మానవ హారంగా నిలబడి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ని ఉపయోగించకూడదని, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలని ప్రజలందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సతీష్, మహాలక్ష్మి, అంజలి, మంజుల, నాగేంద్రమ్మా, ఆయుబ్, జిల్లా టీడీపీ అధ్యక్షులు అంజినప్పా, రాష్ట్ర కురువ కార్పోరేషన్ డైరెక్టర్ పరిమళ, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, మున్సిపల్ అధికారులు, టీడీపి నాయకురాలు వెంకటలక్ష్మి విజయలక్ష్మి చెన్నమ్మ అరుణ మెప్మా సిబ్బంది తో పాటు ఆర్పీ లు తదితరులు పాల్గొన్నారు.

చీపురు పట్టిన జేసీ - డీఆర్‌వో

విశాలాంధ్ర - పుట్టపర్తి : స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్లో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయ సారథి స్వయంగా చీపురు పట్టి చెత్తను తొలగించారు. శనివారం కలెక్టరేట్‌లో ఉన్నతాధికారులు చీపురు పట్టడం పలువురిని ఆశ్చర్యపరిచింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ కార్యాలయం, తమ ఇల్లు, తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం స్వచ్ఛంద కార్యక్రమం చేపట్టిందని ఒకరోజు పరిశుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇల్లు, తమ ఊరు పరిశుభ్రంగా ఉంచుకోవడానికి కృషి చేయాలన్నారు.జిల్లా యంత్రాంగమంతా స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు.

రేణుక గార్మెంట్స్‌కు భూమి పూజ

విశాలాంధ్ర-రొద్దం: స్థానిక మారెమ్మ గుడి రేణుక దేవాలయం సమీపాన రేణుక గార్మెంట్ నిర్మాణానికి భూమి పూజ హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి శనివారం భూమి పూజ చేపట్టారు. ఆయన సందర్భంగా మాట్లాడుతూ నిర్మాణం పూర్తి అయితే మండలంలో పరిసర మండలాల్లో మహిళలకు ఉపాధి అవకాశాలు దొరకతాయని, దూర ప్రాంతాలకు వెళ్ళవలసిన పరిస్థితి ఉండదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పకడ్బందీగా పది పరీక్షలు నిర్వహిస్తాం

విశాలాంధ్ర-నంబులపూలకుంట: సోమవారం నుండి జరిగే పదో తరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు,మాస్ కాపీయింగ్ జరగకుండా పకడ్బందీగా నిర్వహిస్తామని ఎంఈవో గోపాల్ నాయక్ తెలిపారు. ఇప్పటికే పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, మండలంలోని 232 మంది విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్దకు విద్యార్థుల తల్లిదండ్రులు వస్తే వారి ఏకాగ్రతకు భంగం వాటిల్లుతుందని, పరీక్షా సమయంలో కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. నిర్దేశిత సమయానికి అర గంట ముందు కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. ఇతర గ్రామాల నుండి పరీక్ష రాయడానికి వచ్చే విద్యార్థులకు బస్సు ప్రయాణం ఉచితం అని తెలిపారు.

రోగులకు సేవ చేద్దాం..

విశాలాంధ్ర - ధర్మవరం : రోగులకు సేవ చేయడం దైవ సేవతో సమానమని శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ నామ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు సహాయకులకు 380 మందికు భోజనపు ప్యాకెట్లు వాటర్ ప్యాకెట్లను ఆసుపత్రి వైద్యులు , సిస్టర్ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా స్వీట్లు కూడా పంపిణీ చేశారు. అనంతరం కన్వీనర్ నామ ప్రసాద్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలకి సేవాదాతలుగా ఉపేంద్ర,కృష్ణవేణి వారి యొక్క సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుట మాకెంతో సంతోషాన్ని, తృప్తిని ఇచ్చిందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇటువంటి సేవా కార్యక్రమాల్ని పుట్టపర్తి బాబా ఆశీస్సులతో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెంట్ డాక్టర్ మాధవి మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవా సమితి చేస్తున్న ఇటువంటి కార్యక్రమాలు ఎంతోమందికి స్ఫూర్తినిస్తాయని ప్రతి వ్యక్తి తనకున్న దానిలో దాన సేవా కార్యక్రమాలను నిర్వహించినప్పుడే మానవతా విలువలు పెరుగుతా యని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలకు ఆసక్తి కలవారు సెల్ నెంబర్ 9966047044, 9030444065కు గాని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 27మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-ధర్మవరం : పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజాన్ని స్థాపించవచ్చునని రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమవైద్యవిద్యశాఖమంత్రి వై.సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరం పురపాలక సంఘం ఆధ్వర్యంలో గాంధీ సర్కిల్ రైల్వే స్టేషన్ రోడ్డు వద్ద శనివారం ఉదయం స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా తొలుత స్వచ్ఛతా ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన పార్కులో మంత్రి పలు మొక్కలను నాటారు. అలాగే కార్యక్రమానికి ప్రక్కనే ఉన్న 19వ వార్డు లో మంత్రి పరిసరాల పరిశుభ్రత అవగాహనలో భాగంగా చీపురును చేతపట్టి రోడ్డును ఊడ్చారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, పరిసరాల పరిశుభ్రత వల్ల ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుకోవచ్చునని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, కేహెచ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపల్, అనంతపురం జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బాలికల వసతి గృహం ప్రారంభించిన మంత్రి

విశాలాంధ్ర - బత్తలపల్లి : అహర్నిశలు శ్రమిస్తూ లక్ష్యం దిశగా అడుగులేస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విద్యార్థినులకు సూచించారు. బత్తలపల్లిలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో నిర్మించిన బీసీ బాలికల వసతి గృహాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ శనివారం ప్రారంభించారు. విద్యార్థినుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం రూ.2కోట్ల నిధులతో ఇటీవల ఈ వసతి గృహాన్ని నిర్మించింది. ఈ సందర్భంగా మంత్రి వసతి గృహంలోని గదులను, విద్యార్థినులకు అందించనున్న సౌకర్యాలను పరిశీలించి, విద్యార్థినుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. మంత్రివర్యులు విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ఆర్డీవో మహేష్, ఎంపీడీవో నరసింహ నాయుడు, జడ్పిటీసి కోటి సుధా, కోటి బాబు, పాఠశాల హెడ్మాస్టర్ జయశ్రీ, పాఠశాల సిబ్బంది, బిజెపి నాయ కులు అధికారులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

ఘంటసాల వర్ధంతిని జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ధర్మవరం : పట్టణంలోని ఈ.సి.ఆర్.ఆర్ సరస్వతి నిలయం, కళాజ్యోతిలో ఈ నెల 16వ తేదీ ఆదివారం సాయంత్రం 6:30 గంటలకు కళా జ్యోతి ప్రాంగణమునందు పద్మశ్రీ గంటసాల వర్ధంతి సభను నిర్వహిస్తున్నట్లు కళాజ్యోతి కార్యదర్శి బాల గొండరామకృష్ణ తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ ఈ వర్ధంతి సభకు అధ్యక్షులుగా కళాజ్యోతి సంస్థ అధ్యక్షులు కుంటిమల నారాయణ, ముఖ్య అతిథిగా ధర్మవరం-డి.ఎస్.పి హేమంత్ కుమార్ హాజరవుతున్నట్లు తెలిపారు. తదుపరి రాత్రి 7గంటలకు ప్రముఖ గాయకులు బాల కామేశ్వరరావు- హైదరాబాద్, గాయనీ గాయకులు బాల కామేశ్వరరావు- హైదరాబాద్, వీరలక్ష్మి- గుంతకల్, జ్యోతి- అనంతపురం వారిచే ఘంటసాల పాటల కచేరి నిర్వహిస్తున్నామని తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలతోపాటు ఘంటసాల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయాలని తెలిపారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చడమే లక్ష్యం

విశాలాంధ్ర - బుక్కపట్నం : రాష్ట్రాన్ని ఆరోగ్యంధ్రప్రదేశ్‌గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబ నాయుడు ఆశయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని పాముదుర్తి లో రూ.1కోటి 79 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరోగ్యశ్రీ ద్వారా నాణ్యమైన వైద్యం ఆంధ్రప్రదేశ్లో ప్రజలకు అందించేలా చర్యలు తీసుకున్నారని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్యం అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం పాటి జ్యోతి, మెడికల్ ఆఫీసర్లు జ్యోతి ,వెంకట నారాయణ రెడ్డి,టీడీపీ మండల కన్వీనర్ మల్లి రెడ్డి, సతసా జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, నాయకులుకృష్ణమూర్తి, గోపాలపురంగంగాధర్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర-అమడగూరు: స్థానిక మండల కేంద్రంలోని ఎం ఆర్ సి ఎస్ భవనంలో శనివారం మండల విద్యాశాఖ అధికారి జిలాన్ భాష మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలు ఈనెల 17 నుండి 31వ తేదీ వరకు జరుగుతాయని, మండల వ్యాప్తంగా ఉన్న 8ఉన్నత పాఠశాలలో చదువుతున్న మొత్తం 281మంది విద్యార్థిని, విద్యార్థులందరికీ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపరెంటెంట్ డిపార్ట్మెంటల్ అధికారిగా రానా ప్రతాప్ ను, ఇన్విజిలేటర్లుగా 15మందిని ఇన్విజిలేటర్లుగా నియమించడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు.

ఫోటో ఫోజులకే స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర

విశాలాంధ్ర-అమరాపురం : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని ఎక్కడో కొంత చెత్త ఉండే దగ్గర ఫోటో ఫోజులతో సరిపెట్టి కార్యక్రమం ముగించే క్రమంలో పంచాయతీ అధికారులు చేసిన పనులు కళ్ళకు కట్టినట్లు కనబడుతున్నాయి. వివరాల్లోకెళితే మండల కేంద్రంలో స్థానిక కొత్త మసీదు వీధి నందు రంజాన్ మాసం కావడంతో నిత్యం నమాజ్ చేయడానికి మైనారిటీ సోదరులు వచ్చే వీధిలో డ్రైనేజీ నందు పాచి ఏర్పడి విపరీతమైన కంపు, దోమల బెడద ఎక్కువైందని ఈ విషయంపై స్థానిక పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకున్న పాపాన లేదని కాలనీవాసులు తెలిపారు. ఉత్తుత్తి ఫోటో పోజులతో సరిపెట్టే కార్యక్రమం కాకుండా పంచాయతీ అభివృద్ధిపై అధికారులు అంకితభావంతో పట్టణంలో పారిశుద్ధ్య పనులపై దృష్టి పెట్టాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. ఇలాగే కొనసాగితే కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవడం ఇలాంటి అధికారులె బాధ్యత వహిస్తారని, అలానే పారిశుధ్య పనులపై ప్రభుత్వం నుంచి అన్ని రకాలుగా సహాయ సహకారాలు ఉన్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులపై స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ దృష్టికి తీసుకెళ్లడానికి వెనకాడబోమని వారు హెచ్చరించారు.

సంక్షేమాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-రొద్దం: మండల పరిధి కల్లుకుంట రహదారి నుండి పెద్ద గోలపల్లి బీటీ రోడ్డు నిర్మాణం కోసం 75 లక్షల రూపాయలు నిధులతో భూమి పూజ చేసిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ పయనిస్తుందని, మండలంలో 73 పనులలో గాను ఐదు కోట్ల రూ.75 లక్షలు పనులు పూర్తి చేశామని, అదేవిధంగా నలుగురు ఉండి దండేపల్లి క్రాస్ వరకు కోటి 20లక్షలు బిటి రోడ్డు నిర్మిస్తామని, డియర్ కొట్టాల వరకు కోటి 30 లక్షలు బీటీ రోడ్డు నిర్మిస్తామని, నల్లూరు కల్లుకుంట మధ్యన రెండు కోట్ల 80 లక్షల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణం ప్రారంభించి పూర్తి చేయబోతున్నామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్నికి ఆహుతైన వక్క చెట్లు

విశాలాంధ్ర - గుడిబండ : మండలంలోని సీసీ గిరి గ్రామానికి చెందిన రాజప్ప గత ఆరు సంవత్సరాల క్రితం నాటిన 1200 వందల ఒక్క చెట్లును గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో ఒక్క చెట్లు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ ఆరు సంవత్సరాలుగా వక్క చెట్లను కాపాడుకున్నామని పంటకు వచ్చే సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో దాదాపు పది లక్షల వరకు నష్టపోయానని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు రాజప్ప కోరారు.

అలరించిన చిన్నారుల నృత్యాలు

విశాలాంధ్ర-ధర్మవరం: శ్రీ సత్య సాయి జిల్లా కదిరి లో గల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ధర్మవరం పట్టణానికి చెందిన మానస నృత్య కళా కేంద్రం గురువు మానస వారి ఆధ్వర్యంలో కదిరి వేడుకల్లో భాగంగా చిన్నారులు నృత్యం చేసిన వైనం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కూచిపూడి కోలాట నృత్య ప్రదర్శనలతో వారి బృందం అందరినీ అబ్బురపరిచింది. మమ్ములను శ్రీ కాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవ వేడుకలకు ఆహ్వానించడం, మా శిష్య బృందం నాట్య ప్రదర్శన చేయడం అదృష్టంగా, పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం గురువు మానస తో పాటు శిష్య బృందానికి ప్రశంసా పత్రాలు, సన్మానం, బహుమతులను ప్రధానం చేశారు.

చలివేంద్రాల ఏర్పాటు దాహార్తిని తీరుస్తుంది

విశాలాంధ్ర - ధర్మవరం : చలివేంద్రాల ఏర్పాటు ప్రజలకు దాహార్తిని తీరుస్తుందని సిఎస్డిటి ఈశ్వరయ్య తెలిపారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయ ఆవరణం పక్కన గల మండల కన్స్యూమర్ ఫోరం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని సిఎస్డిటి ఈశ్వరయ్య ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల కార్యాలయమునకు గ్రామ పట్టణ ప్రజల నుండి ఎంతోమంది వ్యక్తులు వస్తూ ఉంటారని, ఈ చలివేంద్రం వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. తదుపరి కన్స్యూమర్ ఫోరం వారిని సిఎస్డిటి అభినందించారు. పట్టణంలో మరిన్ని చోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. దాతలు ముందుకు వస్తే ఇవి సాధ్యమవుతుందని తెలిపారు.మండల వినియోగదారుల సంఘం ఉపాధ్యక్షులు గోవిందు, గౌరవ అధ్యక్షులు కుల్లాయప్ప, కార్యదర్శి కాకుమాని రవీంద్ర, కోశాధికారి శుభాన్, ప్రజలు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర-ధర్మవరం : పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంటెంట్ మాధవి, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ నరసింహులు, గూండా పుల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛ ఆంధ్రకార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యులు, సిబ్బంది కలిసి ఆవరణంలోని చెత్తాచెదారాన్ని పరిశుభ్రం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత శుభ్రంగా ఉన్నప్పుడే ఎటువంటి రోగాలు దరి చేరవని తెలిపారు. కావున ప్రతి శనివారం ప్రభుత్వ ఆసుపత్రిలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పనులు నాణ్యతగా చేయండి : మంత్రి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నుండి మడకశిరకు వెళ్లే రహదారిలో అడదాకులపల్లి గ్రామ సమీపంలో జరుగుతున్న రహదారి మరమ్మత్తు పనులని పరిశీలించిన రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత అనంతరం అధికారులతో మాట్లాడుతూ రోడ్లకు నాణ్యమైన మరమ్మతులు పనులు చేయాలని పనులలో అలసత్వం జరగకుండా త్వరితగతంగా పూర్తి చేయాలని అధికారులని అదేశించిన మంత్రి సవిత. ఈకార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

స్వచ్ఛతలో జిల్లాని అగ్రస్థానంలో నిలుపుదాం

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలో దర్గా సర్కిల్లో చేపట్టిన స్వచ్ఛ ఆంధ్రా-స్వచ్ఛ దివస్ సందర్భంగా శనివారం కార్యక్ర మంలో పాల్గొని పరిసరాలను శుభ్రం చేసిన రాష్ట్ర బీసీ సం క్షేమ శాఖ మంత్రి సవిత. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ప్రతి నెలా మూడో శనివారం విధిగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కదిరి : ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొడుతూ పర్యావరణాన్ని పరిరక్షించు కుందామని మున్సిపల్ కమీషనర్ కె. కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుండి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకంలో ప్రజలు చైతన్య వంతులు కావాలన్నారు. ప్లాస్టిక్ భూతం మూలంగా ఇప్పటికే పర్యావరణం నాశనమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఆల్ఫా ముస్తఫా, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-నంబులపూలకుంట: ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపిడివో ఈవోఆర్డీ మాధవ రెడ్డి తెలిపారు. ప్లాస్టిక్ వలన ఇప్పటికే పర్యావరణం పాడయిందని,ప్రజలందరూ చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని పంచాయతీలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. పారిశుధ్యం నిమిత్తం ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు.

విశాలాంధ్ర -చిలమత్తూరు : మండల కేంద్రంలోని స్థానిక శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈనేపథ్యంలో మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీ గ్రామాలలో కార్యదర్శుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రమణమూర్తి, కార్యదర్శి సావిత్రి, ఆర్ డబ్ల్యుఎస్ అధికారి చైతన్య, టీడిపి మండల కన్వీనర్ రంగారెడ్డి, ఎస్సీ రాష్ట్ర డైరెక్టర్ బేకరీ గంగాధర్, మాజీ సర్పంచ్ అశ్వతప్ప, మాజీ కన్వీనర్ నందీష్, ఆటో కలిమ్‌లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - పుట్టపర్తి : పుట్టపర్తిని పరిశుభ్ర పుట్టపర్తి పట్టణంగా తీర్చిదిద్దుదామని నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నెలలో మూడవ శనివారాన్ని స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టింది. శనివారం పుట్టపర్తి పట్టణంలోనీ మున్సిపల్ కార్యాలయం నుంచి కర్ణాటక నాగేపల్లి బ్రిడ్జి వరకు స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో పాటు మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ,మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద, సామకోటి ఆదినారాయణ, సానిటరీ ఇన్స్పెక్టర్ శివయ్య స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు హాజరయ్యారు. ముందుగా స్వచ్ఛత పై ప్రతిజ్ఞ చేశారు. పట్టణంలో స్వర్ణాంధ్ర ..స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణంలో పరక పట్టి చెత్త చెదారాన్ని ఊడ్చారు. పుట్టపర్తి పట్టణంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి పట్టణ ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ ,వైద్య ఆరోగ్యశాఖ, పట్టణ ఆరోగ్య శాఖ ,స్థానిక కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- కొత్తచెరువు : పరిసరాలను ప్రజలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో నటరాజు, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ రాధా, తెలిపారు. కొత్తచెరువు మేజర్ గ్రామపంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర అనే కార్యక్రమంలో భాగంగా శనివారం సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.మేజర్ పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి రామ్ గోపాల్ రెడ్డి, సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర - అగళి : మండలంలోని అన్ని పంచాయతీలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దీవాస్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ఉమేష్ వాల్మీకి సంఘం ఉపాధ్యక్షులు కోడిపల్లి రమేష్ ఎంపీడీవో యాదవేంద్ర,ఈ ఓ ఆర్ డి పద్మ, పాల్గొని అనంతరం జడ్పిటిసి సభ్యులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ అంధ్ర, స్వచ్ఛ దీవాస్ కార్యక్రమం చెప్పట్టుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ హనుమంతరాయప్ప గ్రామ కార్యదర్శి రంగనాథ్, ఆర్డబ్ల్యూఎస్ ఎంఆర్పి వెంకటేష్ బాబు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ముదిగుబ్బ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్రా కార్యక్రమం డాక్టర్ శ్వేత,డాక్టర్ రాజేందర్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ సర్పంచు లక్ష్మీదేవి పిహెచ్ఎస్ సిబ్బంది డాక్టర్లు కలిసి పరిసరాలు శుభ్రం చేసి చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-అమడగూరు: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో శనివారం డిఎల్పిఓ అంజనప్ప ఆధ్వర్యంలో మూడవ శనివారం స్వచ్ఛంద - స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్‌ను ప్రతి ఒక్కరూ పూర్తిగా నిషేధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్ అశోక్, సచివాలయ సిబ్బంది,మండల ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- బుక్కపట్నం : స్వచ్ఛ ఆంధ్ర పై మండల కేంద్రంలోని గ్రామాలలో అధికారులు ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో హై స్కూల్ విద్యార్థుల, అధికారులు, పారిశుద్ధ కార్మికులు కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిపిఓ సమిత మాట్లాడుతూ మాట్లాడుతూ పారిశుభ్రము, పరిసర ప్రాంతాల పరిశుభ్రత, ప్లాస్టిక్ రహిత నిర్మూల నా కోసం ప్రజల్లో చైతన్యం కల్పించేందుకే ఇంటింటా స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగలక్ష్మి రాజు, కౌసల్య, ఈ ఓ ఆర్ డి అశోక్ కుమార్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సాదిక్ భాషా, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర -గుడిబండ : మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ స్వచ్ఛ ఆంధ్రా-స్వచ్ఛ దివస్ సందర్భంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్, పంచాయతీ కార్యదర్శి ప్రకాష్‌లు మాట్లాడుతూ ప్రతి నెలా మూడో శనివారం విధిగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో భూ రీ సర్వే డిప్యూటీ తాహశీల్దార్ రాంభూపాల్ రెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మహమ్మద్ బిలాల్, వీఆర్వోలు దీపారాణి,నేత్రావతి,సంధ్య, వీఆర్ఏ నరసింహమూర్తి, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని రత్నగిరి ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రత్నగిరి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.హరిప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వినోద్ కుమార్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 16, మార్చి 2025

డాక్టర్ సాయి కాళేశ్వర్ ఆశయ సాధనకు కృషి

విశాలాంధ్ర-పెనుకొండ: ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, దివంగత డాక్టర్ శ్రీ సాయి కాళేశ్వర్ మానవసేవే మాధవ సేవగా భావించి పేద ప్రజల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని, ఆయన చేపట్టిన కార్యక్రమాలను నిరంతరం కొనసాగించడానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని షిర్డిసాయి గ్లోబల్ ట్రస్ట్ చైర్పర్సన్ శిల్ప పేర్కొన్నారు. శనివారం స్థానిక శివసాయి మందిరం ప్రాంగణంలో దివంగత డాక్టర్ సాయి కాళేశ్వర్ 13వ వర్ధంతిని గ్లోబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సీనియర్ న్యాయవాది గురు ప్రసాద్, పెనుకొండ డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, సిఐ రాఘవన్, ఎస్ఐ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ముందుగా సాయి కాళేశ్వర్ సమాధికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో శిల్పా మాట్లాడుతూ కాళేశ్వర్ పేదల సంక్షేమమే ధ్యేయంగా కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల వారికి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో కుటుంబసభ్యులు, తండ్రి సుబ్బరాయుడు, నాగిరెడ్డి, చిట్టి బాబు,హరి, బాబుప్రసాద్, ప్రగతి శ్రీనివాసులు, మానవ హక్కుల జిల్లా అధ్యక్షుడు జాన్ ప్రియనాథ్, ఆశ్రమ సిబ్బంది, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -ధర్మవరం : పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో గల ఈ నాగార్జున ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలను శిరిడి సాయిబాబా వేదికగా మారిపోయింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన పాఠశాల చైర్మన్ ప్రమీల, కరెస్పాండెంట్ డోలా పెద్దారెడ్డి, హెడ్మాస్టర్ బాల ఆంజనేయులు, మేనేజ్మెంట్ ఎర్రి స్వామి, సురేష్, టౌన్ టిడిపి అధ్యక్షులు పరిశీలి సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మాట్లాడుతూ పట్టణంలోని పట్టణంలోని మా నాగార్జున ఇంగ్లీష్ మీడియం పాఠశాల తల్లిదండ్రులు ఆశీస్సులతో మంచి గుర్తింపు పొందిన పాఠశాలలగా రావడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. చదువుతోపాటు క్రీడల కూడా మంచి ప్రాధాన్యత ఇవ్వడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. తదుపరి విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. మంచి చదువుతోపాటు నైతిక విలువలు మెలగాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం చేయడం దైవ సేవతో సమానం

విశాలాంధ్ర - ధర్మవరం : వృద్ధులకు అన్నదానం చేయడం దైవ సేవతో సమానమని డ్యాన్స్ మాస్టర్ బాబు బాలాజీ తెలిపారు. ఈ సందర్భంగా గల వృద్ధులకు బాబు బాలాజీ పుట్టినరోజు సందర్భంగా తారక్ చేయూత ట్రస్ట్ ద్వారా రాజేంద్రనగర్ లో గల అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇటువంటి అవకాశం ఇచ్చిన తారక్ చేయుట ట్రస్టుకు, రాజేంద్రనగర్ ఆశ్రమ నిర్వాహకులకు బాబూ బాలాజీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాబు బాలాజీ భార్య కమలా బాలాజీ ,కుమార్తె రామలాలిత్య, తుకారం, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

"స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం

విశాలాంధ్ర - ధర్మవరం : పట్టణంలోనికె.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర "కార్య క్రమంను ధర్మవరం మున్సిపాలిటీ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమములో కె.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు. కార్యక్రమములో భాగంగా ప్లాస్టిక్ నివారణ, పర్యవరణ పరిరక్షణ అవగాహన, ప్రతిజ్ఞ ,ర్యాలి కార్యక్రమము రైల్వే వంతెన కింద, గాంధీ సర్కిల్ దగ్గర,నిర్వహించడం జరిగింది.ఇ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హాజరై పలు కార్యక్రమములో పాల్గొన్నారు. అనంతరమ్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ కె హెచ్. ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో ప్లాస్టిక్ నిర్మూలన లో భాగంగా ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ బాటిల్లను ఎరవేసి క్యాంపస్ క్లీన్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో వైస్-ప్రిన్సిపాల్ డా.ఎస్. చిట్టెమ్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ బి. గోపాల్ నాయక్, డా. ఎఎస్ షమీవుల్లా, ఎస్. పావని, ఎ.కిరణ్ కుమార్, యం. భువనేశ్వరి, యం. పుష్పావతి, యం సరస్వతి, మీనా ,ధనుంజయులు తదితర బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

విశాలాంధ్ర-రొళ్ల: రేపటి నుంచి జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు గురించి ఇన్విజిలేటర్లు, సెంటర్ చీఫ్ లకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎస్.ఎన్ శ్రీధర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చీఫ్ సూపర్డెంట్,డిపార్ట్మెంట్ ఆఫీసర్లు తెలిపారు మండలంలోని డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఏ-సెంటర్,కస్తూర్బా గాంధీ పాఠశాల బి-సెంటర్లలో పరీక్షలు జరగనున్నాయని ఈ సందర్భంగా ఇన్విజిలేటర్లకు శిక్షణ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలానికి కేటాయించిన రెండు పరీక్ష కేంద్రాలు ఏ-సెంటర్ లో 210 మంది,బి-సెంటర్లో 185 మంది పరీక్షలు రాస్తున్నట్లు వివరించారు. పరీక్షలను పగలబంధంగా ప్రశాంతంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించాలని తెలియజేశారు.ఇన్విజిలేటర్లు ఉదయం 8:15 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని విద్యార్థులకు కేటాయించిన గదులను తెలుసుకొని అరగంట ముందు విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు పరీక్ష హాలులో మొబైల్ ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించరాదని అలాగే విద్యార్థులు టెన్షన్కు గురి చేయకుండా సజావుగా పరీక్ష రాసేటట్లు ఇన్విజిలేటర్లను సహకరించాలని సూచించారు.అనంతరం గురుకుల పాఠశాల సందర్శించి మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు అనంతరం విద్యార్థులు కలిసి భోజనం రుచి చూసారు.

వైభవంగా దివ్య జ్యోతి దర్శనం

విశాలాంధ్ర-రొళ్ల: మండల కేంద్రంలో వెలసిన లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం రొళ్ల కొండపై వెలిసిన ఉగ్ర నరసింహస్వామి ఆలయంలో దివ్య జ్యోతి దర్శనం వైభవంగా నిర్వహించారు వేకువ జాము నుంచి ఆలయంలో విశేష పూజలు అభిషేకాలు జరిగాయి అనంతరం పెద్ద సంఖ్య లో భక్తులు కొండపై ఉన్న ఉగ్ర నరసింహ స్వామి ఆలయానికి చేరుకొని పూజల్లో పాల్గొన్నారు ప్రత్యేకంగా చేసిన వంటకాలను నైవేద్యంగా సమర్పించారు ఆల ఎదుట పెద్ద జ్యోతిని వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు శిర హులియర్ హొసదుర్గ చెల్లకెరే తదితర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి రానున్నట్లు తెలిపారు.

టూరిజం నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర-ఉరవకొండ : వజ్రకరూరు మండలం రూపానాయక్ తాండ ధర్తీ అభ జన జాగృతి గ్రామీణ ఉత్కర్ష అభియాన్ పథకం కింద ఎంపిక అయిందని గ్రామాన్ని అన్ని రంగాల్లో కూడా అభివృద్ధి చేయాలని బంజారా సంఘం నేత ఎస్.కె సుబ్రహ్మణ్యం నాయక్ జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. శనివారం గుంతకల్లు మండలం గుండాల తాండ గ్రామానికి జిల్లా కలెక్టర్ గ్రామసభ నిమిత్తం వచ్చిన సందర్భంగా కలెక్టర్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం నాయక్ మాట్లాడుతూ టూరిజం శాఖ నిధులతో బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సామా సంగ్ మహారాజ్ ఆలయం సమీపంలో బంజారాల సౌకర్యార్థం కమ్యూనిటీ హాల్ నిర్మించాలని దర్తీ ఆబా జన జాగృతి గ్రామీణ ఉత్కర్ష అభియాన్ పథకం ద్వారా తండాలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల కు సంబంధించి 23 శాఖల అంశాలు ఉన్నాయని జిల్లా స్థాయి అధికారులతో తండాలో సమావేశం ఏర్పాటు చేసి అవసరమైన సదుపాయాల గురించి చర్చించి ఒక కార్యాచరణ రూపొందించాలన్నారు.

ఆగ్రో ఫారెస్ట్రీపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర -గుత్తి : పట్టణం విరుపాక్షి రెడ్డి ఫంక్షన్ హాల్లో శనివారం అగ్రో ఫారెస్ట్రీ 2024-25 సంవత్సరానికి గాను రైతులకు మొక్కలు నాటే శిక్షణ తరగతులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వనరుల. ఈ ఆగ్రో ఫారెస్ట్రీ ప్రోగ్రాం 2024 - 25 సంవత్సరంలో మొక్కలు నాటే కార్యక్రమంలో రైతులను ఆహ్వానించి వారికి వచ్చే సంవత్సరం గాను ఆగ్రో ఫారెస్ట్ పైన రైతులతో సలహాలు సూచనలు స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా చేయడానికి విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా ప్రాజెక్టు అమలు, కార్బన్ క్రెడిట్స్, పర్యవేక్షణ, ఒప్పందాలు, విస్తరణ ప్రయోజనాలు, శిక్షణ గురించి తెలుసుకోవడానికి రైతులు పెద్ద ఎత్తున ఈకార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం గ్రామాలకు కార్పొరేట్ మద్దతు లభించడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేశారు, ఇంకా చాలామంది రైతులకు ఈ రకమైన కార్యక్రమాలు అవసరం ఉందని అభిప్రాయపడ్డారు,ఫీపోస్ల్ నుండి పెంచల్ కుమార్ ఇఫ్కో నుండి మహబూబ్ వలి,సే ట్రీస్ సీఈఓ సమావేశంలో పాల్గొన్నారు.హ్యాండ్స్ సీఈఓ, డ్రిప్ ఇరిగేషన్ ప్రయోజనాలను వినియోగించుకోవడం, అడవి జంతువుల దాడులను నివారించడానికి బయో ఫెన్సింగ్ పద్ధతిని ఆచరించడంపై ప్రాముఖ్యతను తెలియజేశారు.అటవీ శాఖాధికారులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో సే ట్రీస్, రీజినల్ మేనేజర్ మనోహర్ ప్రోగ్రాం మేనేజర్ పీరవాలి హాండ్స్ సీఈఓ యం..నారాయణస్వామి పీ. సి.ఓ శివ, తదితరులు పాల్గొన్నారు.

ఏవో రాంప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - గుంతకల్ : పారిశుద్ధ్య కార్మికుల పట్ల ఆసుపత్రిలో ఏవోగా విధులు నిర్వహిస్తున్నా రామ్ ప్రసాద్ వేధింపులు ఆపాలని, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది, అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ వై భీమలింగ మాట్లాడుతూ గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రి లో పనిచేసే దళిత మహిళా పారిశుద్ధ కార్మికుల పట్ల ఇదే ఆసుపత్రిలో ఏ.ఓగా విధులు నిర్వర్తిస్తున్న రాంప్రసాద్ కార్మికుల పై లైంగిక వేధింపులకు పాల్పడటమే కాకుండా, డాక్టర్స్ ను కూడా వేదిస్తున్నాడునీ పారిశుద్ధ కార్మికులకు మరియు డాక్టర్స్ కు ఎమ్మార్పీఎస్ మరియు దళిత ప్రజాసంఘాలు అండగా నిలబడి ఆసుపత్రి ముందు ధర్నా చేపట్టడం వలన ఉన్నతధికారులు స్పందించి ఏ. ఓ. రాంప్రసాద్ పై రెండు సార్లు విచారణ కమిటీ వేశారు. రెండు సార్లు విచారణ కమిటీ వారికి ఏ. ఓ. పై పారిశుద్ధ కార్మికులు, డాక్టర్స్ మరియు దళిత ప్రజాసంఘాలు లిఖిత పూర్వక పిర్యాదు చేసి 4 నెలలు గడుస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోలేదు, ఒక భాద్యతాయితమైన హోదాలో ఉండి ఇలాంటి చేష్టలకు పాల్పడం చాలా సిగ్గు చేటు, ఏ. ఓ. తప్పు చేసినట్టు ఆధారాలు ఉన్నప్పటికీ అతనిపై చర్యలు తీసుకోక పోవడం చాలా భాధ కరమైన విషయం. రాంప్రసాద్ లీవ్ లో ఉన్నప్పటికీ అతనికి నెల నెల జీతం మాత్రం అధికారులు వేస్తున్నారు. ఇది చాలా దుర్మార్గం. ఏ. ఓ. పైన చర్యలు తీసుకోక పోతే ఎమ్మార్పీఎస్ మరియు దళిత సంఘాలను కలుపుకొని ప్రభుత్వ ఆసుపత్రి ముందర రిలే నిరాహార దీక్షలు చేపడుతమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం ఇంచార్జ్ వై. ఎర్రిస్వామి, పట్టణ అదేక్షులు బి. సంపత్, బుర్ల రాజేష్, రమేష్, కిరణ్, వెంకటేష్, నల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్లడ్ బ్యాంకులో కాంపోనెంట్స్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-గుంతకల్: ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంకులో కాంపోనెంట్స్ ఏర్పాటు చేసి పేదలకు ఉచితంగా ప్లాస్మా, ప్లేట్ లెట్స్, ప్యాకేట్ సేల్స్, అందేలా చూడాలని , అనంతపురం జిల్లా కలెక్టర్ డా వినోద్ కుమార్‌కి వినతిపత్రం అందజేసిన జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్ హరి ప్రసాద్ యాదవ్ ఈ సందర్భంగా శనివారం ఉదయం గుంతకల్ మండలంలోని గుండాల తాండ గ్రామంలో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమాన్నికి అతిథులుగా హాజరైనటువంటి అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌కి జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ గుంతకల్లు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నెలకొన్న కాంపోనెంట్ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. గుంతకల్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంకులో కేవలం హెూల్ బ్లడ్ మాత్రమే లభ్యం అవుతుంది అని దానివల్ల పేదలు ప్లేట్ లెట్స్, ప్లాస్మా. ప్యాకెట్ సేల్స్. అవసరమైనప్పుడు వారు వేల రూపాయిలు ఖర్చు పెట్టి ప్రయివేటు బ్లడ్ బ్యాంకులో కొనుకోవలసి పరిస్థితి ఏర్పడిందని కంపోనెంట్స్ ను ఏర్పాటు చేసి ల్యాబ్ టెక్నీషియన్స్ కొరతను మరియు స్టాఫ్ నర్సుల కొరతను భర్తీ చేయగలిగితే సమస్య పరిష్కారం అవుతుంది అని పేర్కొన్నారు. అలాగే గుంతకల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఎంఆర్ఐ సిటీ స్కానింగ్ లేకపోవడం వల్ల పేద ప్రజలు బళ్లారి కర్నూలు ,అనంతపురం స్కానింగ్ సెంటర్లకు వెళ్లి వేల రూపాయలు ఖర్చు పెట్టుకోవాల్సి వస్తుందని సమస్యకు పరిష్కారం చూపాలన్నారు.

కలెక్టర్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు

విశాలాంధ్ర- గుంతకల్: మండల పరిధిలోని గుండాల తండాలో కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో కలెక్టర్ తనిఖీ చేసి, తర్వాత అన్నప్రాసన మరియు సామూహిక సీమంతాలు ఐసిడిఎస్ సిడిపిఓ భారతి ఆధ్వర్యంలో నిర్వహించింది ఈ కార్యక్రమానికి నారాయణస్వామి హాజరై సామూహిక సీమంతాలు అన్నపాసన చేసినారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవి సర్పంచ్ లక్ష్మీదేవి, సీమంతలు నిర్వహించి నారు సూపర్వైజర్లు అంగన్వాడి టీచర్లు ఆయా పిల్లల తల్లులు హాజరైనారు స్వచ్ఛత సేవ భాగంగా పరిసరాలు పరిశుభ్రత గురించి తెలిపి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ భారత్‌పై ప్రతిజ్ఞ చేయించినారు.

మామిడి పంటపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - శెట్టూరు : మండల పరిధిలో యాటకల్లు, మంగంపల్లి గ్రామంలో మామిడి పూత దశలో చేపట్టవలసిన ఈ యాజమాన్యం పద్ధతుల గురించి రైతులకు వివరించారు. ఆర్టికల్చర్ అధికారి గౌసియా బేగం, శనివారం మండల పరిధిలో యాటకల్లు, మంగంపల్లి, గ్రామాల్లో మామిడి పంటలు పరిశీలించి ప్రస్తుతం మామిడి పంటల్లో వస్తున్నటువంటి మార్పులను బట్టి మనం ఏవిధంగా పంటను కాపాడుకోవాలి అని రైతులు తెలిపారు. ప్రస్తుతం ఎక్కువగా మామిడి పంటలో తేనె మంచు పురుగు ఎక్కువగా కనిపిస్తుంది, తేనెమంచు పురుగును ఏ విధంగా కంట్రోల్ చేయాలని రైతులకు తెలిపారు. అన్నం వార్చినటువంటి గంజిని స్ప్రే చేయడం వలన రెండు మూడు రోజులలో అట్ట మాదిరిగా ఉడిపోవడం వలన ఈ విధంగా నివారించవచ్చును, రైతులకు తెలిపారు. మామిడి రైతులు ఫ్రూట్ కవర్స్, కట్టుకోవడం వలన తామర పురుగులు నివారించుచున్నారు, ఫ్రూట్ కవర్స్ మామిడి తోటలో ఉపయోగించడం వలన పండు మొక్క నాణ్యత మరియు దిగుబడే కూడా పెరుగుతుందని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్ అనిల్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

భారత మానవ అభివృద్ధి శాఖ అవార్డు అందుకున్న

డాక్టర్ రామలింగ చౌదరి

విశాలాంధ్ర-ఉరవకొండ : శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం గ్రామీణ అభివృద్ధి శాఖలో అకాడమిక్ కన్సల్టెంట్‌గా పని చేస్తున్న ఉరవకొండ మండల పరిధిలోని షేక్షానపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ గడపూటి రామలింగ చౌదరికి శనివారం భారత సామాజిక మండలి శాస్త్ర పరిశో ధనా సంస్థ ద్వారా భారత మానవ అభివృద్ధి శాఖ అవార్డును ప్రదానం చేసింది. ఈయన గ్రామీణాభివృద్ధి విభాగంలో విశ్రాంత ఆచార్యులు, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ మాజీ రెక్టార్,మాజీ రిజిస్ట్రార్ ఆచార్య జి.శ్రీధర్ పర్యవేక్షణలో కరువు ప్రాంతం అయిన అనంతపురం జిల్లాలో వ్యవసాయ అభివృద్ధి ద్వారా గ్రామీణ ప్రజల జీవనోపాధి భద్రతను మెరుగు పరచడంపైన పరిశోధనలు చేశారు.అంతేకాకుండా పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో గ్రామీణాభివృద్ధి,వ్యవసాయ రంగం సంబంధా లపై, సూక్ష్మ నీటి పారుదల సౌకర్యాల ప్రాధాన్యతలను గురించి అనేక పరిశోధనా పత్రాలు సమర్పించారు. గ్రామీణ అభివృద్ధి విభాగం ద్వారా చేస్తున్న పరిశోధనలకు భారత మానవాభివృద్ధి శాఖ అవార్డు లభించింది.

స్వచ్ఛతను ఒక ఉద్యమ స్పూర్తిగా పని చేద్దాం

విశాలాంధ్ర-కదిరి : ప్రతి ఒక్కరు స్వచ్ఛతను ఒక ఉద్యమ స్పూర్తిగా పని చేద్దామని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డా. హుసేన్, ఆయుష్ డిపార్ట్మెంట్ డాక్టర్ సులేమాన్ తెలిపారు. ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర దివాస్‌లో భాగంగా ఊరూ వాడా స్వచ్ఛతా మార్గంలో పయనించాలని, స్వచ్ఛాంధ్ర-ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ఏరియా ఆసుపత్రి వైద్య సిబ్బంది చీపురు చేత పట్టి రోడ్డు ఊడ్చారు. ఈ స్పూర్తి ఒక్కరోజుతో ఆగిపోకూడదని, స్వచ్ఛత అనేది మన రోజువారీ జీవితంలో భాగం కావాలని అందరి చేత ప్రతిజ్ఞ. చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేమకల్లు ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- బొమ్మనహాల్ : మండలంలోని నేమకల్లు గ్రామంలో వెలిసిన శ్రీ ఆంజనేయ స్వామి వారికి శనివారం విశేష పూజలు జరిగాయి. ప్రధాన అర్చకులు అనిల్ కుమార్ చార్యులు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వేకువజామున సుప్రభాత సేవ,పంచా మృత అభిషేకం నిర్మల్య విసర్జన, విష్ణు పారాయణం, అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించి వెండి కవచం, పుష్పలంకరణ చేసి నైవేద్యం సమర్పించినా అనంతరం మహామంగళ హారతి ఇచ్చారు. ఈసందర్భంగా వందలాది భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలయసన్నిదిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయావరణంలో స్వామివారి పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది ఓబన్న, తదితరులు పాల్గొన్నారు.

గోల్డ్ తనఖా బ్యాంకు ప్రారంభించిన చవ్వా గోపాల్ రెడ్డి

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు సమీపంలో శనివారం ఓ బిజినెస్ మేన్ కు చెందిన గోల్డ్ లోన్ తనఖా బ్యాంకును టిడిపి సీనియర్ నాయకులు క్లాస్ వన్ కాంట్రాక్టర్, కోన ఉప్పలపాడు చవ్వా గోపాల్ రెడ్డి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోను సౌకర్యం కల్పిస్తున్న సదరు కీర్తన గోల్డ్ లోన్ తనఖా బ్యాంకు నిర్వాహకులను మెచ్చుకున్నారు. ఖాతాదారులు బ్యాంకులకు దేవుళ్లు అని వారికి రీజనబుల్ వడ్డీలకు లోన్ లు ఇవ్వాలని రుద్రమ నాయుడు అన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు సిఐ ఈరన్న, తెలుగు యువత నాయకుడు కోడూరు నీలకంఠ రెడ్డి తదితరులు ఉన్నారు.

మేధో హక్కులు ప్రగతికి మెట్లు..

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ : మేధో సంపత్తి హక్కులు ప్రగతికి మెట్లు అని అశోక్ దొప్పలపూడి, డైరెక్టర్, ఐపిఆర్ ట్రైబ్, హైదరాబాద్ పేర్కొన్నారు. మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ (మిట్స్) లో జాతీయ ఐపీ ఔట్రీచ్ మిషన్‌లో భాగంగా శనివారం ఐపీ అవగాహన సదస్సు ను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ.. పేటెంట్లు, కాపీరైట్‌లు , ట్రేడ్‌మార్క్‌ల యొక్క ముఖ్య అంశాలను హైలైట్ చేశారు. భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న ఐపి ల్యాండ్‌స్కేప్‌పై విలువైన అంతర్దృష్టులను అందించారు. ప్రతి కళాశాలకు పేటెంట్ ఉత్పత్తి పరిశోధన బలం అని, అందులో ఉన్న లోతును, విస్తృతిని ఆయన వివరించారు. పేటెంట్లు ఆవిష్కరణ, వాటి యొక్క పనితీరుతో సంబంధం ఉన్న మేధో సంపత్తిని రక్షిస్తాయి అని, అది ఎలా పనిచేస్తుంది, ఎలాతయారు చేయబడింది, ఎలా ఉపయోగించబడుతుంది అనే అంశాలను తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ ఆర్. తులసిరామ్ నాయుడు, కో-ఆర్డినేటర్ , అడ్వైజర్ అండ్ కన్సల్టెన్సీ, డా. పి. శివయ్య, కో-ఆర్డినేటర్ , అసోసియేట్ డీన్-ఆర్‌డి పాల్గొన్నారు.

స్వచ్ఛ ఆంధ్ర-స్వేచ్ఛ దివస్

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ మండలం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుభ్రత కార్యక్రమం చేపట్టారు మొక్కలు నాటారు ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ పరిసరాల శుభ్రతే ఆరోగ్యానికి భద్రత అని ప్రతిఒక్కరు తమపరిశరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మొక్కలు నాటి పెద్దాయేలా పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం స్వచ్ఛంధ్ర దివస్ ప్రతిజ్ఞ సిబ్బందితో చేయించారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది నాగరంగయ్య, షఫీ, శేఖర్ సునీత, జినాతున్నిసా, మంగమ్మ, రాణి ఎస్తర్, గౌస్ పీర, శమీమ్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని ఆర్.వి స్వామి కళ్యాణ మండపంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షా శిబిరం ఏర్పాటు చేసినట్లు వాసవి క్లబ్ అధ్యక్షుడు కాసంశెట్టి శ్యాం ప్రసాద్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత కంటి పరీక్షా శిబిరం బెంగళూరు శంకర్ కంటి ఆసుపత్రి, వైద్యుల సౌజన్యంతో ఏర్పాటు చేశామన్నారు. ఈ ఉచిత కంటి శిబిరంలో వైద్యులు దాదాపు 90 మందికి కంటి పరీక్షలు చేయగా 54 మంది కంటి ఆపరేషన్ కు ఎంచుకున్నారన్నారు.

ఈ కార్యక్రమానికి విచ్చేసిన రోగులకు భోజనం సదుపాయం దాతల సహకారంతో ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సెక్రెటరీ కొప్పరపు కుమార్, ట్రెజరర్ జైని శేష ఫణి, వి209ఏ గవర్నర్ కందూరి సుబ్బరామయ్య, ఐఐసి ఆఫీసర్ భూమా సూర్యనారాయణ, వైస్ గవర్నర్ కుప్పం సత్యనారాయణ, క్యాబినెట్ సెక్రటరీ బండారు శివకుమార్, ఐపీసీ ఆఫీసర్ ఎన్సీఎల్ వెంకటసుబ్బయ్య, రీజన్ చైర్ పర్సన్ టంగుటూరి చంద్రశేఖర్, జోన్ చైర్ పర్సన్ అచ్యుత నాగేంద్ర గుప్త, రీజన్ సెక్రెటరీ జొన్నగడ్డ హరి రామకృష్ణ, క్లబ్ డైరెక్టర్స్ తిరుపతయ్య, విక్కీ సంతోష్,పణిశేఖర్, ఆరవేటి సుబ్బారావు, పాల్గొన్నారు.

శేష వాహనుడై విహరించిన శ్రీవారు

విశాలాంధ్ర -కదిరి టౌన్ : నవ నరసింహుని క్షేత్రములలో కెల్ల భక్త ప్రహ్లాద సమేతముగా స్వయంభూగా వేలశియున్న క్షేత్రము శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం. చారిత్రాత్మకంగా వాసికెక్కి. ప్రసిద్ధిగాంచిన వైష్ణవ క్షేత్రం ఇది. శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవములలో భాగంగా శనివారం శేష వాహనంపై అలంకరించిన శ్రీవారు తిరువీధుల్లో విహరించారు. ప్రత్యేక అలంకరంతో భక్తులకు దర్శనమిచ్చారు. గోవింద నామస్మరణలతో భక్తులు పులకించిపోయారు. పల, పుష్పాలు, టెంకాయలను సమర్పించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. 15 రోజుల పాటు అత్యంత వైభోపేతముగ జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవాలలో ప్రతి ఉత్సవానికి ప్రత్యేకత ఉంటుంది. తనకల్లు మండలం కొక్కంటి పాలేగాళ్ల ఆధ్వర్యంలో సాంప్రదాయకంగా వచ్చే కొక్కంటి జ్యోతికి బ్రహ్మోత్సవాల్లో చాలా ప్రత్యేకత ఉంది. శనివారం ఉదయమే కొక్కంటి నుండి బయలుదేరి శ్రీవారి ఉత్సవాల్లో జ్యోతి సంప్రదాయతను చాటుకుంది.

అధైర్యపడకండి అండగా ఉంటా : మంత్రి

విశాలాంధ్ర - రొద్దం : రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ శనివారం చినమంతురు మాజీ సర్పంచ్ వెంకటేష్ కుమారుడు సాయి గణేష్ అనారోగ్యంతో బాధపడుతూ ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న వారింటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని తల్లిదండ్రుల పరామర్శించి ఆర్థిక సాయం అందజేసి అండగా ఉంటాం అధైర్య పడకండి ఆదుకుంటామని తెలియజేసింది. ఇదే సందర్భంగా కందుకూర్లపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త ఆంజనేయులు పక్షవాతంతో బాధపడుతూ ఉండగా ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని వైద్య ఖర్చులకోసం ఆర్థిక సాయం అందజేసి అన్ని విధాల ఆదుకుంటామని తెలియజేసింది ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉచిత గుండె, కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర -గుడిబండ : మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర మెడికల్ వారి ఆధ్వర్యంలో మార్చి 17న సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో ఉచిత గుండె మరియు కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీ సిద్దేశ్వర మెడికల్ స్టోర్ యజమాని లోకేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గుండెనొప్పి, చాతినొప్పి, గుండె దడ, ఆయాసం,కళ్ళుతిరగడం, గుండెలో మంట కలగడం, చాతిలో బరువుగా ఉండటం,నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం,కాళు వాపురావడం, చెమటలు పట్టడం, గలవారు. నియోజకవర్గంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

సీనియర్ ఇంటర్ విద్యార్థులకు వీడ్కోలు

విశాలాంధ్ర - గుడిబండ : మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే కళాశాలలో ఇంటర్ సెకండియర్ విద్యను పూర్తి చేసుకొని కళాశాల నుండి ఉన్నత విద్యకు వెళుతున్న విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్ ఆధ్వర్యంలో వీడ్కోలు పలికారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసుకుని ఉన్నత విద్యకు వెళుతున్న బాలికలతో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేరుస్తూ కళాశాల అధ్యాపకులను గుర్తు చేసుకుంటూ పట్టుదలతో ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఇంటర్ సెకండియర్ విద్యార్థులకు సూచించారు. ఈ క్రమంలో కళాశాల విద్యార్థులు కళాశాల నుండి విడిపోతున్న సందర్భంగా తీవ్రమైన భావోద్వేగానికి గురి అయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పి.ఎ.బాలకృష్ణ కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు పంపిణీ

విశాలాంధ్ర-బత్తలపల్లి: మండల కేంద్రంలోని రామాపురం చెందిన పరిటాల యూత్ తరిగోపుల చౌదరి ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సమయంలో సహాయ పడటానికి అట్టలు మరియు పెన్నుల ను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు అవసరమైన పరీక్ష సామాగ్రి అందజేశారు. అనంతరంతరిగోపుల చౌదరి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో రాణించటానికి వారి భవిష్యత్తునుమెరుగుపరచుకోవటానికి ఈ సమయం ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులు కూడా ఈ సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహించడం ద్వారా రామాపురంలో యువకులు చొరవకు విద్యార్థుల పట్ల వారికున్న శ్రద్ధకు నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ వెంకట్ నాయుడు, ఉపాధ్యాయులు శ్రీరాములు, రవీంద్ర, గంగిరెడ్డి, చంద్రశేఖర్, వరదరాజులు, లక్ష్మీనారాయణ, తరిగోపుల నారాయణప్ప, రాము నరిశెట్టి రామాంజనేయులు బయన్న ,దివాకర్, రాజకుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకం నిషేధం వల్లనే స్వచ్ఛ ఆంధ్ర సాధ్యం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఎన్.సి.సి, ఎన్ఎస్ఎస్ సంయుక్తంగా స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్ సి సి జోనల్ కమాండింగ్ ఆఫీసర్ అలోక్ త్రిపాటి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించడం వలన స్వచ్ఛ్ ఆంధ్ర సాధ్యమవుతుందని ప్లాస్టిక్ వలన కలిగే దుష్ప్ర పరిణామాల గురించి వివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి ప్రోగ్రాం ఆఫీసర్ వెంకట శ్రీనివాసులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కాంతారావు, డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.